## జాతకం

# ఇంట్లో శని ఫొటో పెట్టుకోవచ్చా?

పేరు: నరేష్ నాయక్
పుట్టినతేదీ: 01-07-1995
సమయం: సాయంత్రం
జన్మస్థలం: లింగాల, మహబూబ్‌నగర్ జిల్లా
రాశి: వృశ్చికరాశి, అనూరాధ, జ్యేష్ట.
ప్రశ్న: నా ఆరోగ్యం గురించి చెప్పండి.

నరేష్ గారూ! మీరు ఇచ్చిన వివరాల ప్రకారం మీది ఆశ్లేష, అనూరాధ కాదు అని గమనించగలరు. లేదా మీది అనూరాధ/ జ్యేష్ట అనకుంటే అప్పుడు మీరు ఇచ్చిన జన్మతేదీ వివరాలు తప్పు. ఇక మీ ఆరోగ్య విషయానికి వస్తే... మీకు అర్ధాష్టమ శని, శుక్ర/ శుక్ర దశ. ఆ శుక్రుడు అష్టమంలో వుండటం వలన 2014 దాకా జాగ్రత్తలు తీసుకోండి.

★ వాయువ్య దోషం ఉండకూడదు. అనగా వాయువ్యంలో తెగటం, పెరగటం, వీధిశూల, ఎంట్రన్స్, అన్నీ ఇబ్బందులే)

★ శని, గురు, శుక్ర జపాలు చేయించండి.

★ ప్రతి సోమవారం దేవాలయ సందర్శన చేయండి.

★ చేతికి ముత్యం, పచ్చ వుంటే తీసెయ్యండి.

★★★

పేరు: సురేష్
స్థలము: వరంగల్

మేడమ్‌గారూ! నేను టెన్త్ క్లాస్‌లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయినాను. 2011లో ఇంటర్ మొదటి సంవత్సరం సీ.ఈ.సీ., లో అన్ని సబ్జెక్ట్స్ ఫెయిల్ అయినాను. నాకు చదవు మీద ఇంట్రస్టు లేదు. ఐటిఐలో ఎలక్ట్రీషియన్ కోర్సు చేయాలని అనుకొనుచున్నాను.

నా పుట్టిన తేది ప్రకారం ఏ నక్షత్రం వచ్చును. మంచి దశ వచ్చునా. ఏ పనిలో రాణిస్తాను. ఏ రత్నమును ధరించవలెను. దయ చేసి నా దిశ, దశ, నక్షత్రాలు అన్నియు వివరముగా తెలపగలరని కోరుచున్నాము. నాకు మనః శాంతి లేదు. ఏ పని చేయలేకపోతున్నాను. మా తల్లిదండ్రులకు నేను వ్యతిరేకముగా ప్రవర్తించున్నాను. నేను పుట్టినపుడు జంజముతో అనగా ప్రేవులు మేడను వేసుకొని పుట్టినాను అని నా తల్లిదండ్రులు చెప్పుచున్నారు. కావున దయ ఉంచి మీరు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించగలను. నాకు పుట్టిన యేడు నుంచి ఏ నక్షత్రము ఎన్ని సంవత్సరము ఉన్నదో, ఇప్పుడు ఏ నక్షత్రము ఎన్ని రోజులు జరుగునో వివరంగా తెలుపండి.

మీ నక్షత్రం పుష్యమి 3వపాదం, మీకు కర్కాటక రాశి, సింహలగ్నం. మీరు కింది పరిష్కారాలు పాటించండి. అన్నీ సర్దుకుంటాయి.

★ పెద్దవారికి గౌరవం ఇవ్వటం, మంచిగా మాట్లాడటం మొదటి పరిష్కారం.

★ కుడిచేతి చూపుడు వేలికి ధరించండి 2 కెరెట్స్ పుష్యరాగం.

★ కెంపు - కుడిచేతి వుంగరం వేలికి ధరించండి 2 కెరెట్స్

★ దక్షిణం పనికారాదు ఇల్లు ముఖం (అందులో వున్నారని తెలుస్తున్నది)

★ 2014 తర్వాత అంతా శుభం

★ కోపం, చిరాకు తగ్గించుకోండి

★ పర్సనల్ అపాయింట్‌మెంట్‌తో కలవండి.

★★★

తొందరపాటు కోపం ఎక్కువ. కోపం వల్ల అందరికి శత్రువు అవుతున్నాను. మంచి రెమిడీస్, ధరించవల్సిన రింగ్ తెలుపండి.

– సంపత్, హైదరాబాద్

మీరు పుట్టిన లగ్నం వల్ల కోపం చాలా తీవ్రంగా వుంది. ముందుగా అందర్నీ గౌరవించటం తప్పక ఆచరించాల్సింది. పెద్దవారికి మర్యాద ఇవ్వటం వల్ల వారి అశీస్సులు మీకు తప్పక అవసరం. అనవసర విషయాలలో తలదూర్చి మధ్యవర్తిత్వం నడపవద్దు.

★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన 7 వారాలు

★ కనకపుష్యరాగం వెండిలో ఒక కెరెట్‌పైన.

★ 'దక్షణం' దిక్కు గృహానికి అనుకూలం కాదు.

★ పెద్దవారికి గౌరవం ఇవ్వాలి.

★ ప్రతిమాట మాట్లాడే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించి, మాట్లాడాలి.

★ మాటలు తక్కువగా మాట్లాడి ఎదురి వారిని ఎక్కువగా అర్థం చేసుకోవాలి.

★ తప్పక మీకు మంచి భవిష్యత్తు ఉంది.

★★★

నేను డిగ్రీ చివరి సంవత్సరం చుదువుతున్నాను. చదవులో పూర్తిగా వెనుకబడి ఉన్నాను. అతికష్టం మీద డిగ్రీకి వచ్చాను. ఇక్కడ సైతం నా పరాజయ జైత్రయాత్ర కొనసాగుతోంది. మా తల్లిదండ్రులకు ఒక్క కొడుకుని. అన్నింటా వెనుకడుగే. ముగ్గురు, ఆడపిల్లల తర్వాత జన్మించాను నేను. నా జీవితంలో ఉన్నత స్థికి వచ్చేది. ఎలా? మరీ ఇంత నష్ట జాతకుణ్ణా? ఏ రంగంలో స్థిరపడగలనో సూచించండి? ఎప్పుడు? నాకు దైవభక్తి చాలా ఎక్కువే మరి. ఎందుకింత నాకు ఈ గడ్డు పరిస్థితులు ఏదైనా పని మొదలు పెడితే కాదు. చదవడంలోను వాయిదాలు. ఇక నా జీవితం ఇంతేనా? దయతలచి సూచించగలరు? ఇంకా శనిదేవుని ఫోటో ఇంట్లో ఉండవచ్చా? మేము ఇటీవల గృహప్రవేశం చేసినాము. మా ఇంట్లో అద్దెకు ఉండే వ్యక్తి వద్ద శని దేవుని ఫోటో ఉంది. ఇది మంచిదేనా?

– వినోద్, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా

మీకు దాదాపు 2014 దాకి ఇదే స్థితి వుండే అవకాశలున్నాయి. ఏలినాటి శని వల్ల, లగ్నరాహు దశ వల్ల, బాధక బుధ అంతర్దశ వల్ల ఇలా చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్య విఘ్నాలు, ఎదుగుదల లేని పరిస్థితులు. ఈ క్రింది పరిష్కారాలు పాటించండి.

★ 'కెంపు' కనీసం ఒక కెరెట్ కుడిచేతి మధ్య వ్రేలికి ఆదివారం ఉదయం 6-7 మధ్య ధరించుట మంచిది.

★ బుధవారం 'దుర్గాదేవి గుడిలో' కుంకుమ పూజ వీలయితే చేయించండి. లేదా 16 బుధ వారం దేవాలయానికి వెళ్ళండి. "దుర్గేస్మృతా హరసిభీతి మశేషజంతోః స్వస్థైః స్మృతా మలుమతీవ శుభాంద దాసి దారిద్ర్య దుఃఖ భయహారిణికాత్వదన్యా సర్వే పకార కరణాయ సదార్ద్ర చిత్తా!" (21 సార్లు నిత్యం) 2014 సం॥ దాకా చదవండి.

★ ఉత్తరం పడదు.

- డా. ఉదయగిరి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .............................
పుట్టిన తేదీ : .............................
పుట్టిన సమయం : .......................
పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com